

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 20 ఆగస్టు 2025 7 పేజీలు




### ఆయిల్ పామ్ సాగు

# లక్ష్య సాధనకు కృషి చేయాలి

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి




**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లకు ఆయిల్ పామ్ సాగుపై శిక్షణ నిర్వహించారు. ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 5630 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని, ఈ సంవత్సరం1500 ఎకరాలలో ఆయిల్ పామ్ గెలలు కోతకు వచ్చాయని తెలిపారు. రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలు నేరుగా పంటను.ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు రకాల సబ్సిడీలను అందిస్తోందని అన్నారు. ఈ పంటను ఒకసారి నాటితే 4 సంవత్సరాల తర్వాత దిగుబడులు ప్రారంభం అవుతాయని, 30 సంవత్సరాల పాటు నిరంతర (మిగతా 2లో)





### నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టును మంగళవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సాంగ్వాన్ మంగళవారం పరిశీలించారు. ప్రాజెక్టులోకి 83,000 క్యూసెక్కుల వరద నీరు లాగా 85,000 క్యూసెక్కుల వరద నీటిని మందిర నదిలోకి 15 వరద గేట్ల ద్వారా వదులుతున్న నీటిని పరిశీలించారు అలాగే 36 సంవత్సరాల తర్వాత ట్రైలర్‌గా నీరు వదిలిన 20 గేట్లను పరిశీలించి (మిగతా 2లో)



# ఎరువుల గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలానికి పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ నిజాం సాగర్ మండలంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, అచ్చంపేట్ పరిధిలో గల నర్సింగ రావుపల్లి ఎరువుల (మిగతా 2లో)

### సింగూర్ హల్దీ వాగు, ఘనపూర్ ప్రాజెక్టుల నుండి

# భారీ వరద వస్తుంది సార్..

- జలదిగ్బంధంలో అన్నదాతలు
- పేరుకు 15 గేట్లు ఎత్తివేత
- దిగువకు నీళ్లు వదలండి అని నిజాంసాగర్ ప్రాజెక్టు అధికారులను వేడుకుంటున్నా రైతులు
- నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్టం సామర్థ్యానికి చేరిన నీటిని వదలడంలో అధికారుల ఆంతర్యం ఏమిటో.
- ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాల్లో సుమారు 3000 ఎకరాల్లో నీట మునిగిన వరి పంట పొలాలు

2లో



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



# శ్రీరామ సాగర్‌ను సందర్శించిన మంత్రి జూపల్లి



**సూర్య బాల్కొండ / మెండోరా**

శ్రీరామ సాగర్ ప్రాజెక్టును మంగళవారం రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లు ఆకస్మికంగా పరిశీలించారు. ప్రాజెక్టులోకి ఎగువ నుంచి వస్తున్న ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలను ప్రాజెక్టు అధికారులు మంత్రికి వివరించారు. 39 గేట్ల ద్వారా దిగువకు వదులుతున్న నీటిని మంత్రి పరిశీలించారు. నది పరివాహక ప్రాంత ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వారికి తగు సూచనలు తెలియజేయాలని అన్నారు.

## సింగూర్ హల్దీ వాగు, ఘనపూర్ ప్రాజెక్టుల నుండి

# భారీ వరద వస్తుంది సార్..

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాల్లోని మంజీరా నది పరివాహక ప్రాంతంలో ఉన్న రైతులకు సుమారు 20 గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలు మూడు వేల ఎకరాల వరకు ఎగువ నుండి వస్తున్న భారీ వరద సింగూరు ప్రాజెక్టు నుండి 43 వేల క్యూసెక్కులు మరియు హల్దీ వాగు నుండి 40,000 క్యూసెక్కులు ఘనపూర్ వాగు నుండి 15వేల క్యూసెక్కులు పోచారం ప్రాజెక్టు నుండి ఏడున్నర వేల క్యూసెక్కులు మంజీరా నది గుండా, నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద చేరడంతో నిజాంసాగర్ ఆయకట్టు సామర్థ్యం, 1405 అడుగులకు,1403.70 ఫిట్,17.802 టీఎంసీలకు అయినప్పటికీ, మంగళవారం మధ్యాహ్నం, వరకు, 15.943 టీఎంసీలు, నీరు నిల్వ చేరింది. అయినప్పటికీ ఎగువ నుండి వస్తున్న భారీ వరదను దిగువకు వదిలినట్లయితే ఎగువన ఉన్న మాంజీర నది పరివాహక ప్రాంతంలో ఉన్న రైతులకు భారీ పంట పొలాల ముంపు నుండి రైతులు గడ్డెక్కి అవకాశం ఉంది. కానీ నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం అవేవీ సమీరా పట్టించుకోకుండా నిజాంసాగర్ రాయకట్టుకు కావలసిన 1405 అడుగుల నీటికి, అంటే 17 టీఎంసీల నీరు నిల్వ ఉంచాలని లక్ష్యంతో ఆయకట్టులో అధికంగా నీటిని నిల్వవుస్తూ విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి 1, 20,000 క్యూసెక్కుల నీరు భారీ వరద వచ్చినప్పటికీ 85000 క్యూసెక్కుల నీరు వదులుతూ 40 వేల క్యూసెక్కుల నీరును ప్రాజెక్టులు నిలువ చేస్తూ ఎగువన ఉన్న మాంజీర నది పరివాహక ప్రాంత రైతులను నష్టపరుస్తున్నారు నీటిపారుదల శాఖ



అధికారులు. 15 గేట్ల ద్వారా నీరు విడుదలన్నీ చెప్పడం కానీ ఒక్కో గేటు నుండి 566 క్యూసెక్కుల నీరును విడుదల చేస్తూ 15 గేట్లు ఎత్తినామంటూ చేతులు దులుపుకొని తమ పని తాము చేసుకుంటూ రైతుల పట్ల అధికారులు విషం జల్లుతున్నారు.ఇంకా వర్షాకాలం అయి పోయిన లేదు వర్షాలు భారీగా అక్కడక్కడా కురుస్తూనే ఉన్నాయి అయినప్పటికీ నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటిని భారీ వర్ధన వైపు నింపుతూ మరోవైపు కొద్ది మేర నీటిని వదులుతూ వారి పని వారు కొనసాగిస్తున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువన ఉన్న ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన సుమారు 20 గ్రామాల రైతులు వారి పంట పొలాలు నీట మునిగి తీవ్ర ఆందోళన చెందినప్పటికీ పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు రైతులు తమ మొరను విన్నవించిన పట్టించుకునే పాపాన అధికారులు లేరు. ఎగువన ఉన్న సింగూరు ప్రాజెక్టు సామర్థ్యం, 29.917 టీఎంసీలు కాగా ప్రాజెక్టు స్వల్ప ప్రమాదం ఉన్నప్పటికీ ముందస్తుగా అధికారులు గుర్తించి 19.534 టీఎంసీల నీటిని మాత్రం నిలువ ఉంచి ఆ ప్రాజెక్టు నుండి వస్తున్న వరదను 40, 821, క్యూసెక్కుల నీటిని దిగువకు మాంజీర నదిలోనికి వదిలేస్తూ ఆ ప్రాజెక్టును అప్రమత్తం చేస్తూ అధికారులు ఎప్పటికప్పుడు నీటి కొలతలు చూస్తూ అప్రమత్తమైతున్నారు. దాంతోపాటు ఎగువన ఉన్న పసుపు యేరు, రామాయంపేట తూప్రాన్ నుండి వర్షాలు అధికంగా కురవడంతో అతి భారీగా వరద సుమారు 40000 క్యూసెక్కుల వరకు భారీ వరద మాంజీర నదిలో కలుస్తుంది. దాంతోపాటు ఘనపూర్ వద్ద ఉన్న చిన్నచిన్న వాగుల నుండి, సుమారు ఒక 20 వేల క్యూసెక్కుల నీరు మంజీర నదిలో కలవడంతో దాంతో పాటు పోచారం ప్రాజెక్టు నుండి ఏడున్నర వేల క్యూసెక్కుల నీరు కలిసి మొత్తం సుమారు లక్ష ఇరవై వేల క్యూసెక్కుల నీరు నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి కలవడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుతూ వాటర్ వెనక్కి కొట్టడంతో మజీర నది పరివాహక ప్రాంతంలో ఉన్న రైతుల పంట పొలాల్లో భారీగా నీరు చేరి వరి పంట మొత్తం బురద పాలవుతుంది. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు స్థానిక ఎమ్మెల్యేకు రైతులు మొర పెట్టుకున్న, అధికారులకు చెప్పామంటూ చేతులు దులుపుకుంటున్నారు. కనీసం ఎగువ నుండి వస్తున్న భారీ వరదను నిజాంసాగర్ ప్రాజెక్టు అధికారులు పూర్తిగా గమనించి దిగువకు నీరును వదిలి రైతులను ప్రాజెక్టును కాపాడవలసిందిగా పలువు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా, నీట మునిగిన వరి పంట పొలాలు నష్టపోయి అన్నదాతలు అరగోసపడిన అధికారులకు మాత్రం ఏ మాత్రం పట్టనట్టు వ్యవహరిస్తూ ప్రాజెక్టు నీటి సామర్థ్యం పై శ్రద్ధ వహిస్తూ వ్యవహరిస్తున్నారు. వచ్చే వరదను కనీసం అధికారులు గమనించి ఇకనైనా దిగువకు నీటిని వదిలి రైతులను వారి పంట పొలాలను రక్షించాలని పలువురు,రైతులు పేర్కొంటున్నారు.

## భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని..

**- 10 ఫీట్ల ఎత్తు లోపు విగ్రహాలే గుండ్ల చెరువులోకి అనుమతి.**

**- ఆర్మూర్ సిఐ సత్యనారాయణ గౌడ్.**

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య.**



ఆర్మూర్ పట్టణంలోని గణేష్ మండపాల నిర్వాహకులు 10 ఫిట్ల ఎత్తు లోపు విగ్రహాలను మాత్రమే గుండ్ల చెరువులోకి అనుమతిస్తామని సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు. మంగళవారం రాత్రి పోలీసుల ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంతో పాటు మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులు ముందుగా పోలీస్ ఆన్లైన్ యాప్ లో మండపాల వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు వద్ద అభివృద్ధి పనులు జరుగుతున్నందున 10 ఫీట్ల లోపు విగ్రహాలను మాత్రమే తీసుకురావాలని సూచించారు. అంతకన్నా ఎక్కువ ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. డీజే లను నిషేధించినట్లు స్పష్టం చేశారు. ఎవరు కూడా నిబంధనలను అతిక్రమించరాదని వివరించారు.లిఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కోటార్మోర్ హనుమాన్ ఆలయంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాల ని సిఐ సూచించారు. ఇలాంటి ఉత్సవాలకు గ్రామాభివృద్ధి కమిటీ సహకారం ఎంతో అవసరం అని అన్నారు. దీంతో గ్రామ విద్య కమిటీ సభ్యులు మాట్లాడుతూ పోలీసులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో గ్రామ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, కోశాధికారి టవర్ రవి, ఉపాధ్యక్షుడు రాజన్న, ప్రధాన కార్యదర్శి లూకా, జాయింట్ సెక్రెటరీ కిషన్, అడ్వైజర్ శ్రీకాంత్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా కుల సంఘాల సభ్యులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫోటో గ్రాఫర్లకు సన్మానం

**సూర్య ఆర్మూర్**




ఆర్మూర్ పట్టణంలో వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సభ్యులు ఉత్తమ ఫోటోగ్రాఫర్లను సన్మానిం చారు. ఇందులో భాగంగా మంగళ వారం సీనియర్ ఫోటోగ్రాఫర్లు విజయ్ స్వామి, ఆకృతి రాములను ఘనంగా సన్మానించారు. శాలువాలు మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఆకుల రాజు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఫోటోగ్రాఫర్లు తమ వృత్తి నైపుణ్యాలను ప్రదర్శిస్తూ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి దాసరి గోపికృష్ణ, సభ్యులు దాచేపల్లి సంతోష్, కుమార్, నసీరుద్దీన్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్,దుర్గామాతలకు ప్రత్యేక పూజలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ తండాలో మంగళవారం గిరిజనులు సేవలాల్, దుర్గామాతలకు ప్రత్యేక పూజలుచేశారు.గత ఐదు వారాలుగా తండాలో శ్రావణమాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేసి సేవలాల్, దుర్గామాతల గుడి వద్ద ఉపవాస దీక్షలు విరమించి సేవలాల్,దుర్గమాతలకు నైవేద్యంతో సమర్పించారు.ఈ కార్యక్రమంలో తాండ పెద్దలు దేవాసోత్ భరత్ నాయక్,తాండ మాజీ సర్పంచ్ గోవింద నాయక్,మోతిరాం నాయక్, సంధ్యా నాయక్,తార్య నాయక్, పీరియా నాయక్, రవినాయక్, రమేష్ నాయక్,ప్రకాష్ నాయక్,కూల్ సింగ్ నాయక్,సక్కు నాయక్,బన్సీ నాయక్, రామునాయక్,బద్రు నాయక్,కిషన్ నాయక్,సర్వర్ నాయక్, జిలియా నాయక్,విట్టల్,రమేష్,వస్రం, కిషన్,శివరాం, రవి,రతన్,తాండ పెద్దలు ,యాడీలు, ఆడపడుచులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి

**(మొదటి పేజి తరువాయి)**

ఆదాయాన్ని ఇస్తుందని, కోతులు ముట్టని, పందుల బెడద, దొంగల బెడద లేని, తక్కువ కూలీలు అవసరమయ్యే పంట ఆయిల్ పామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలకు 90 శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తుందని, రైతు కేవలం ఒక ఎకరానికి 1000 రూపాయల చొప్పున జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి, నిజామాబాద్ పేరిట డీడీ చెల్లిస్తే 50 మొక్కలు ప్రీ యూనిక్ కంపెనీ వారిచే అందిస్తామని తెలిపారు. ఆయిల్ పామ్ మధ్యలో మొక్కజొన్న, జొన్న, పసుపు, కూరగాయలు, సోయా వంటి అంతర పంటలను సాగు చేసుకోవచ్చని, ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు ఎకరానికి రూ. 4200/ చొప్పున రైతు ఖాతాలో సంవత్సరానికి ఒకసారి జమ చేస్తారని వివరించారు. చిన్న, సన్నకారు, ఐదెకరాల లోపు విస్తీర్ణం ఉన్న వారికి 90 శాతం రాయితీ, ఎస్సీ, ఎస్టీ రైతులైతే 100 శాతం రాయితీ, 5 ఎకరాల పైబడి విస్తీర్ణంలో సాగు చేసే వారు 80 శాతం రాయితీ కింద డ్రిప్ సౌకర్యం పొందవచ్చని తెలిపారు. ఈ విషయాలను రైతులకు అర్థమయ్యే విధంగా తెలియజేస్తూ, లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జె.గోవిందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు, అన్ని మండలాల ఏ.ఓ లు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్

**(మొదటి పేజి తరువాయి)**

ఆయా గేట్లకి అవసరమైతే మరమ్మత్తులు చేయించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ప్రాజెక్టులో పూర్తిస్థాయిలో నీరు ఉన్నది కాబట్టి సందర్శకులు అధిక సంఖ్యలో వచ్చే ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున పోలీస్ రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని వరద నీటి నిర్వహణకు పొగడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు సబ్ కలెక్టర్ కిరణ్మయి సీఈవో శ్రీనివాస్ స్థానిక ఆర్డిఓ ఎమ్మార్వో ఇతర రెవెన్యూ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- ఐకెపి మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు**

అనంతరం నర్సింగరావు పల్లె గ్రామ సమీపంలో ఐకెపి మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించేందుకు స్థలాన్ని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి పరిశీలించి స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలు అందించాలని స్థానిక తాసిల్దార్ బిక్షపతిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## ఎరువుల గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**(మొదటి పేజి తరువాయి)**

గోదామును వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో యూరియా స్టాక్ ను పరిశీలించారు. 71 యూరియా బస్తాలు గోడౌన్లో నిల్వ ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రైవేటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా ఇచ్చేటట్టు చూడాలని, మన జిల్లాకు ప్రభుత్వం సరఫరా చేసిన చేసిన యూరియా మన జిల్లా రైతులకు మాత్రమే అందేటట్టు చూడాలని దానిలో భాగంగా జిల్లా చెక్పోస్టులలో గట్టి భద్రత ఏర్పాటు చేయాలని అన్నారు.రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను రైతులు ఉపయోగించేలా రైతులను చైతన్యవంతం చేయాలని అన్నారు. నానో యూరియా రేటు తక్కువ ఉండటంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని నానో యూరియా రవాణాకు అదనంగా రవాణా ఖర్చులు కూడా ఉండవు, డ్రోన్ ద్వారా సులభంగా పిచికారి చేయవచ్చు కాబట్టి యూరియా బస్తాలకు బదులు నానో యూరియా ప్రమోట్ చేయాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం వారు వారి యొక్క సొసైటీల ముందు ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటన చేస్తూ యూరియా మేనేజ్మెంట్ చేయాలని సూచించారు. రైతు యొక్క పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ షాపుల వద్ద అధికారులు ఉండి యూరియా డిస్ట్రిబ్యూషన్ పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడా సబ్సిడీ యూరియా పక్కదోవ పట్టకుండా అనగా ఇండస్ట్రీస్ కు, గాని ప్లైవుడ్ ఇండస్ట్రీస్ గాని పెయింట్ ఇండస్ట్రీస్ గాని వెళ్లకుండా అధికారులు పరిశ్రమలను సర్ప్రైజ్ విజిట్స్ చేయమని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి , జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్, సహకార సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో, ఆర్కే కళాశాలలో ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ డే

**సూర్య కామారెడ్డి టౌన్**

స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున వరల్డ్ ఫోటోగ్రఫీ డే ను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ బి చందర్ నాయక్ మరియు విశిష్టాధిగా రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మరియు కామారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అడిషనల్ కలెక్టర్ బి చందర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఫోటోగ్రఫీ కళను , నైపుణ్యాన్ని మరియు వాటి యొక్క ప్రభావాన్ని గౌరవించేందుకు వరల్డ్ ఫోటోగ్రఫీ డే ను జరుపుకుం




టారని తెలియజేశారు. ముఖ్యంగా ఫోటోగ్రఫీ అనేది జీవితాన్ని చిత్రీకరించే ఒక సృజనాత్మక మాధ్యమం మరియు చారిత్రాత్మక సంఘటనల నుంచి వ్యక్తిగత క్షణాల వరకు ఫోటో మన జ్ఞాపకాలను పదిలంగా ఉంచుతాయి అని తెలియజేశారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఫోటో ఒక క్షణాన్ని నిలిపే శక్తి కలిగినది ఆ ఫోటో వివిధ రకాల భావాలను నిలిపి ఉంచు తుంది. మరియు వివిధ సంస్కృతులను కలిపే సామర్థ్యం కలిగినది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఫోటోగ్రఫీ అధ్యక్షులు శ్రీనివాస్ రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు శంకర్ కార్యదర్శి కృష్ణ హరి గారు కోశాధికారి వెంకట రమణ , డాఎం బాలరాజు, ధనుంజయ, సుధాకర్, నవీన్ , విద్యార్థులు అధ్యాపకులు పాల్గొని, 30 కి పైగా జిల్లా వ్యాప్తంగా ప్రముఖ ఫోటోగ్రాఫర్లను సన్మానిం చారు. వీరందరూ తమ సేవలు గుర్తించి సన్మానం చేసినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే ఆదేశాలకు మేరకు వరద ఉధృతి పరిశీలించిన నాయకులు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి గోదావరి నది వరద ఉధృతి తీరాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశీలించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. మంగళవారం త్రివేణి సంగమ గోదావరి నది వద్ద ఇరు రాష్ట్రాల మధ్య ఉన్నటువంటి బ్రిడ్జిపై నుండి మీరు భారీ ఎత్తున పొంగి ప్రవహించడంతో చుట్టుపక్కల ఉన్నటువంటి శివార్లలోని పంట నీటిని మునిగిపోయిన వాటిని పరిశీలిం చారు. మహారాష్ట్ర- నిజాంసాగర్ ఎగువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున సుమారు రెండు లక్షలకు క్యూసెక్కుల నీరును రావడంతో గోదావరి నది తీర ప్రాంతంలో కందకుర్తి ,నీలా, పేపర్ మిల్ ఉన్నటువంటి పంటలు నీట మునిగిపోయిన వాటి వివరాలు తీసు కొని, రైతులకు నష్టం వాటిల్లకుండా ఎమ్మెల్యే సహకారంతో, ప్రభుత్వం చొరవతో నష్టపరిహారం అందించేలా చర్యలు చేపడతామన్నారు. వెళ్లిన వారిలో మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీను, అంజయ్య, మాజీ ఏఎంసి ఉపాధ్యక్షుడు ధనుంజయ్, మాజీ సొసైటీ చైర్మన్ సిహెచ్ రాములు, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్, ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, మాజీ సర్పంచులు కలీమ్ బేగ్, రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, గయాసోద్దీన్, ఒడ్డెక్క మోహన్, నరసయ్య, రవి, పురుకాన్, ఆవేజ్ బేగ్, సిరాజ్,లింగం,అనిల్, సాయిలు, సురేష్, ఏఈఓ గోపికృష్ణ, పంచాయతీ కార్యదర్శి నవీన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

**సూర్య బాన్సువాడ రూరల్.**



శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవా లని సీఐ అశోక్ సూచించారు. పట్టణంలో మంగళవారం పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అందరూ కలిసికట్టుగా సహకరించాలని కోరారు. విగ్రహాల ప్రతి ష్టాపన, ఊరేగిం పులు, నిమజ్జన కార్యక్రమాల్లో శాంతి భద్రతలు కాపా డేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మద్యం సేవించి హడా వుడి చేయడం, డీజేలు, పెద్ద ఎత్తున శబ్దాల సౌండ్ సిస్టమ్స్ వాడకూడదని సూచించారు. నిమజ్జనం కోసం అధికారులు ఏర్పా టు చేసిన చెరువులు, ట్యాంక్ బండ్లలోనే నిమజ్జనం చేయాలని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి వినాయక ఉత్సవాలను ఆనందంగా శాంతియుతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని, మండపాల నిర్వాహకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఈ లింక్ https://policeportal.tspolice.gov.in/index.htm లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పి ఆర్ టి యు మహా ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య నసురుల్లాబాద్**



సెప్టెంబర్ 1న జరగనున్న పి ఆర్ టియూ మహా ధర్నా కరపత్రాల ఆవిష్కరణకు సంబంధించి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. నసురుల్లాబాద్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గునిగిరి హను మాన్లు మహా ధర్నా కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఉపా ధ్యాయ ఉద్యమ చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన హజరత్ ధర్మాలు సమాజంలో శాంతి, ఐక్యత, న్యాయపరమైన విలువలకు ప్రతీకగా నిలు స్తాయని ఆయన గుర్తుచేశారు. ఈ మహా కరపత్రాల ద్వారా యువతకు చరిత్రలోని గొప్ప స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని మండల కార్యదర్శి చందు తెలిపారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయ సంఘాలు, జిల్లా నాయకులు,విద్యార్థి ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని మహా ధర్మకరపత్రాల ప్రాముఖ్యత ను వివరించారు. రాబోయేతరాల కు మత సామరస్యం, మానవ విలువలు మరియు సమానత్వం గురించి అవగాహన కలిగించడా నికి ఇది ఒక చారిత్రక కార్యక్రమం గా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మహాసభలను జయప్రదం చేయండి

**సూర్య బాన్సువాడ రూరల్**



మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో ఈనెల 20 నుంచి 22 వరకు నిర్వహించే సిపిఐ పార్టీ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు అన్నారు. పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవా రం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహాసభలకు జాతీయ నాయ కులు, సిపిఐ పార్టీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, మాజీ పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్యే లు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. నూతన ఎజెండాతో పార్టీ బలోపేతం కో సం భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. సమావే శంలో శంకర్, చెన్నంగారి సురేష్, కమ్మరి రాములు, ఒల్లెపు గంగాధర్, కృష్ణ, నర్సింలు, గంగామణి, జమున, సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోట దుర్గమాత ఆలయంలో అన్నదానం

**సూర్య బాన్సువాడ రూరల్**



పట్టణంలోని కోటగల్లిలో కోట దుర్గామాత ఆలయంలో మంగళవారం కాలనీ వాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు కురుపటి మమత యోగేశ్వర్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అమ్మవారికి నలభై మూడు తులాల వెండి చెమ్మయిలను దాత బలరామన్ కేస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతకు సన్మానించారు.

# ఇరు రాష్ట్రాలకు రాకపోకల బంద్

**సూర్య రెంజల్**



త్రివేణి సంగమ గోదావరి ఉగ్ర రూపం దాల్చి పొంగి పొర్లుతూ పరవళ్ళు తొక్కుతూ ప్రవహించడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి మంగళవారం ఉధృతంగా ప్రవహించింది. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో ఇరు రాష్ట్రాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఎక్కువ ప్రాంతాల నుండి భారీ ఎత్తున వరద నీరు లక్షల క్యూసెక్కులకు పైగా రావడంతో గోదావరి నదిపై ఉన్నటువంటి బ్రిడ్జి పైనుండి పొంగి పారుతూ ప్రవహించింది. ఉదయం నుండి సాయంత్రం వరకు నదీ బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహించడంతో రాకపోకలు జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టారు

# పంట పొలాల్లో ఇసుక కంకర మేటలు

**సూర్య బాన్సువాడ.**



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని పలు గ్రామాల్లో రైతులను కుదిపేశాయి. ముఖ్యంగా మల్లారం శివారులో పరిస్థితి దారుణంగా మారింది. అటవీ ప్రాంతం నుంచి ఉధృతంగా వచ్చిన వరద నీరు గ్రామ శివార్లగుండా ప్రవహించి పొలాల్లోకి చేరింది. ఫలితంగా పంట పొలాల్లోకి భారీగా ఇసుక, కంకర పేరుకుపోయిమేటలుఏర్పడ్డాయి. జాతీయ రహదారి పనుల కోసం కాంట్రాక్టర్ వేసిన ఇసుక, కంకరను వరద ప్రవాహం కొట్టుకువచ్చి రైతుల పొలాల్లో పోసింది. దీంతో పలు ఎకరాల్లో పండిస్తున్న వరి, మక్క, పంటలునష్టపోయాయి. తమ కష్టార్జిత ధనం పెట్టి సాగు చేసిన పంటను ఒకే వర్షంతో కోల్పోయామని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేసి పరిహారం అందించాలని, రహదారి పనులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టర్ కూడా బాధ్యత వహించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**- మండల ప్రత్యేక అధికారి**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి సమస్య ఉన్న మండల అధికారులకు సమాచారం అందించాలని, ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# సంత్ సేన మహారాజ్ పూజా కార్యక్రమం

**సూర్య రెంజల్**



మండల కేంద్రంలో సంత్ సేన మహారాజ్ పుణ్య తిథి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పుణ్య తిథిలో భాగంగా సంత్ సేన మహారాజ్ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. సంతు సేన మహారాజ్ భజన కీర్తనలతో సంఘ సంస్కరణల కోసం ఎంతో పాటు పడ్డారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు నారాయణ, నరసయ్య, నారాయణ, సతీష్, నరసయ్య, నవీన్, కిషన్, గంగాధర్, స్వామి తదితరులు ఉన్నారు.

# నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని విడనాడాలి

## - సిపిఎం డిమాండ్

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయని అందులో భాగంగానే బోధన్ నిజాం సూర్ ఫ్యాక్టరీని నడిపించటంలో రెండు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతోటే అది మూలన పడ్డదని ఆయన విమర్శించారు. గతంలో ఈ జిల్లా నుంచి ఎంపికైన బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ మెట్పల్లి నుండి బోధన్ వరకు పాదయాత్ర నిర్వహించి బోధన్ నిజం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించటానికి కేంద్రంతో పోరాడి నిధులు సాధిస్తానని రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచ్కెనా దీన్ని నడిపిస్తామని హామీ ఇచ్చారు, కానీ గెలిచిన తర్వాత దాని పూసే మర్చిపోయారని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం గత బిఆర్ఎస్ నిర్లక్ష్యం చేయటంతో తాము అధికారంలోకి వస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ప్రభుత్వపరంగా దాన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చి గెలిచి అధికారంలోకి వచ్చి 19 నెలలవుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఉప సంఘం వేసి చేతులు దులుపుకుందని దాన్ని నిర్వహించి నడపటానికి ఒక్క రూపాయి నిధులను కేటాయించకుండా రైతులతో చర్చించకుండా చెరుకును పండిరచకుండా కాలయాపన గడుపుతున్నారని కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీని అమలు జరపటం లేదని కౌలు రైతులకు, వితంతువులు వికలాంగులు వృద్ధులు ఇస్తాం పెంచుతామన్న పెన్షన్ మర్చిపోయారని వీటన్నిటినీ ప్రభుత్వం వెంటనే దృష్టి పెట్టి నిధులను కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం బోధన్ ఏరియా కార్యదర్శి జే. శంకర్ గౌడ్, ఏరియా కార్యదర్శి వర్గం సభ్యులు యేశాల.గంగాధర్, జంగం గంగాధర్, ఏరియా కమిటీ సభ్యులు సుందరి కుమారస్వామి కుక్రియాల బాలయ్య, అర్జున్, గోపి తోకల దత్తు. బేకరీ గంగాధర్ పత్రి ఎల్లన్నత దితరులు పాల్గొన్నారు.

# అలుగు పై వున్న మట్టి నీ తొలగించి మా పంట పొలాలను రక్షించండి

**- తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన వెంకటాపూర్ గ్రామస్తులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్లారెడ్డి మండలంలోని వెంకటపూర్, వెల్లుట్ల పేట కు చెందిన రైతుల పంట పొలాలు నర్వ చెరువు అలుగు పై ఉన్న మట్టినీ పోసి ఎత్తును పెంచడం వలన వెంకటాపూర్, వెల్లుట్ల పేట శివారులో ఉన్న రైతుల పంట పొలాలు నీట మునిగిపోయాయని మునుగుతున్న మా పంట పొలాలను రక్షించాలని వెంకటాపూర్, వెల్లుట్ల పేట రైతులు గౌలపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో, తహసిల్దార్ ప్రేమ్ కుమార్ కు మంగళవారం ఉదయం వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వెంకటాపూర్ ,వెల్లుట్ల పేట,గ్రామ రైతులు గౌలపల్లి మల్లేష్ మాట్లాడారు ఆయన మాట్లాడుతూ వెంకటపూర్ గ్రామ శివారులో ఉన్న నర్వ చెరువు అలుగుపై మట్టి నీ పోయడం వల్ల నీటిమట్టం పెరిగి పంట పొలాలు మునుగుతున్నాయని , అలుగు పై అదనంగా పోసిన మట్టిని తొలగించాలని ఎల్లారెడ్డి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు రైతులు వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు సుమారు 100 ఎకరాల పంట పొలాలు నీట మునిగాయని రెవెన్యూ అధికారులు నర్వ చెరువు అలుగు పై ఉన్న మట్టిని తొలగిస్తే మునిగిన పొలాలు ను రక్షించిన వారిగా మిగిలిపోతారని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటాపూర్, వేల్లుట్ల పేట రైతులు మంద్రు రాములు, అయ్యల సాయిలు గౌలపల్లి ప్రశాంత్ కంచుమల్లి మహేందర్ పంతులు మహేందర్ తదితర రైతులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

## - నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్

**సూర్య మాక్లూర్**




వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ..మండల వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ఐకమత్యంగా నిర్వహించుకోవాలన్నారు.విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తుందన్నారు.నిమజ్జనం రోజు విగ్రహాలను వీలైనంత త్వరగా ఊరేగింపులోకి తీసుకురావాలని సూచించారు.సమస్యలు సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఈ శాంతి సమావేశంలో తహసీల్దార్ ఆకుల శేఖర్,ఎస్ఐ రాజశేఖర్,ఎంపీడీవో బ్రహ్మానంద రెడ్డి,వివిధ గ్రామాల గణేష్ మండపల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆంగ్ల విభాగంలో గోల్డి బల్బీర్ కౌర్ కు డాక్టరేట్ ప్రధానం

**సూర్య ఇందూర్**



తెలంగాణ యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో పరి శోధక విద్యార్థి గోల్డిబల్వీర్ కౌర్ తన పరిశోధనను కాకతీయ విశ్వవిద్యాల యం రిటైర్డ్ ప్రొఫెసర్ వి శ్రీనివాస్ పర్యవేక్షణలో 'ద ఇమేజ్ ఆఫ్ న్యూ వుమెన్ స్టడీ ఆఫ్ శోభడీ సెలక్ట్ నావెల్స్' అనే అంశంపై పూర్తి చేసింది. ఈరోజు జరిగిన మౌఖిక పరీక్షకు ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ కి చెందిన ప్రొఫెసర్ జి.తిరుపతి కుమార్ ఆన్లైన్లో హాజరైనారు. ప్రొఫెసర్ జి తిరుపతి పరిశోధ కురాలు గోల్డి బల్బీర్ పరిశోధి ంచి విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాం త గ్రంథంలో అభ్యుదయ స్త్రీవాదం, లింగ సమానత్వం, కుటుంబా ఆర్థిక రాజకీయ స్వావలంబన పై సమగ్రంగా విశ్లేషణ ఉందని ఇది సమా జానికి ఎంతో ఉపయోగపడుతు ందని పరిశోధకురాలను అభినందించారు. ఈ బహిరంగ మౌఖిక పరీక్షకు డీన్ ప్రొఫెసర్ లావణ్య, విభాగాధిపతి డాక్టర్ కెవి రమణ చారి, చైర్ పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డాక్టర్, పి సమత, డాక్టర్ ఎల్ జోష్నా, డాక్టర్ ఎన్ స్వామి రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ నగరంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం..నిజామాబాద్ నగరంలోని సారంగాపూర్ హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద సయ్యద్ వసీం ఓ ఆటోలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సోదాలు నిర్వహించి అతన్ని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి నుంచి 100 గ్రాములు ఎండు గంజాయి,ఒక సెల్ ఫోన్,ఆటో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అలాగే ఎక్కడైనా గంజాయి రవాణా,విక్రయం జరిగిన 8712658970 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ స్వప్న తెలిపారు.ఈ దాడిలో రామ్ కుమార్,హమీద్, విష్ణు, అవినాష్,భోజన్న పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రహదారి పరిశీలన

**సూర్య మోపాల్**

మోపాల్ మండల్ కాల్పోల్ తండా గుట్ట పై కురుస్తున్న వర్షపు నీటి ప్రవాహానికి రహదారి దెబ్బతింది. పంచాయతీ డీఈ శంకర్ నాయక్, ఏఈ శ్రవణ్ కుమార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఏకథాతటిగా కురుస్తున్న నీరు కల్వర్ట్ వద్దకు ఒకే సారి వచ్చి రోడ్డుపై ప్రవహించడంతో దెబ్బతిన్నట్లు గుర్తించారు. మరమ్మతులకు అంచనాలు నమోదు చేసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్, మాజీ సర్పంచ్ బర్మల్ బలరాం తదితరులు ఉన్నారు.

# చెరువుల వద్ద చేపలు పట్టడానికి వెళ్లదు

## - ఇరిగేషన్ ఏఈ

**సూర్య- బిక్కనూర్**



మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నందున మండలంలోని పలు ప్రాంతాలలో చెరువులు నిండి అలుగు పారుతున్నాయని, మత్స్యకారులు, యువకులు చేపలు పట్టడానికి చెరువుల వద్దకు వెళ్ళవద్దని ఇరిగేషన్ ఏఈ ఆనందం చెప్పారు. మంగళవారం మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారులో ఉన్న పటేల్ చెరువు నిండి అలుగు పారుతుండడంతో ఆయన చెరువు ప్రాంతాన్ని సందర్శించారు. చెరువు నిండడంతో గ్రామ నాయకులు, రైతులు గంగ మ్మకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసి చెరువులు నిండడం సంతోషకరమని, చెరువులు నిండినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మరికొన్ని రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ తుడుం స్వామి, మాజీ ఉపసర్పంచ్ రామగళ్ళ బిక్షపతి, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# సహ చట్టం ద్వారా పోలీస్ కేసుల వివరాలు వెల్లడించాలి

**సూర్య- బిక్కనూర్**



సమాచార హక్కుచట్టం ద్వారా దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోగా ఇవ్వాలని ఆర్టిఐ జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆర్టిఐ పిటిషన్ దాఖలు చేసినట్టు ఆయన చెప్పారు. గడువు దాటిన అధికారులు సమాచారం ఇవ్వకపోవడం సరికాదన్నారు. సహ చట్టం ద్వారా కోరిన సమాచారాన్ని నేరుగా దరఖాసుదారులకు అందజేయాలని రెండవ ఎస్ ఐ నరేందర్ ను ఆయన కోరారు.

# యువత హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య- బిక్కనూర్**




యువతకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక చెప్పారు.మంగళవారం మండలంలోని దక్షిణ ప్రాంగణంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే 5కే రెడ్ రన్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్,సోషల్ వర్క్ డిపార్ట్మెంట్ డాక్టర్ అంజయ్య,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రోగ్రాం మేనేజర్ చల్ల సుధాకర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు జ్యోతి, రాణి, దివ్య, రుచిత, బాలకృష్ణ,సాయి క్యాంపస్ విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్య ఉప కేంద్రంలో మందులు అందుబాటులో ఉండాలి

**సూర్య- బిక్కనూర్**



ఆరోగ్య ఉప కేంద్రాలలో రోగులకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప కేంద్రంలో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గుడిసె బాబు, డాక్టర్ విజయ మహాలక్ష్మి, ఆశా కార్యకర్తలు దుర్గా, లక్ష్మి ఉన్నారు

# మంజీరా నీటి వల్ల నీట మునిగిన పంటలను పరిశీలించిన ఆర్డీవో

### - మండలంలో 1200 ఎకరాల్లో ముంపుకు గురైన పంటలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

మంజీరా నది వరద నీటి వల్ల నిజాంసాగర్ బ్యాక్ వాటర్ తో నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో నీట మునిగిన వరి పంటలను ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ రావు, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మండలంలోని వెంకంపల్లి,తాండూర్,చీనూర్, వాడి,నాగిరెడ్డిపేట,వెంకంపల్లి, లింగంపల్లి, బంజారా తండాతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి నీట మునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంజీరా వరద నీటి వల్ల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 1200 ఎకరాలు పంటలు నీట మునిగాయని ఆయన తెలిపారు. నిజాంసాగర్



ప్రాజెక్టు గేట్లు ఎత్తి క్రిందికి నీటిని విడుదల చేస్తున్నట్టు, పంట పొలాల నుంచి త్వరగా నీరు వెళ్లిపోయేలా తగు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులెవరు ఆధర్యపడవద్దని నీట మునిగిన పంట పొలాలను సర్వే చేసి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక తయారు చేసి పంపించడం జరుగుతుందన్నారు.అలాగే చీనూర్, వాడి, మెల్లకుంట తండా గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.అకాల వర్షం కారణంగా ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో 12 నివాసపు గృహాలు పాక్షికంగా కూలిపోయినట్లు తెలిపారు. మండలంలోని మెల్లకుండా తండాలో వర్షానికి కూలిపోయిన సునీత నివాసపు ఇంటిని ఆయన పరిశీలించారు. వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లకు ప్రభుత్వం తరఫున బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని పనులు నాణ్యతతో చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి,ఏవో సాయికిరణ్, ఆర్ ఐ మొహ్మద్, పంచాయతీ కార్యదర్శులు సరేందర్,పవిత్ర , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రామచంద్రా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సంజీవులు,దివిటీ కిష్టయ్య, పర్వత్ రావు,వస్రాం నాయక్, పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు, గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దు

**సూర్య పిట్లం**



మండలకేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలో మంగళవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు పిట్లం ఎస్సై వెంకట్రావు ఆధ్వర్యంలో షీటీం, పోలీస్ కళాబృందం సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే షీటీంలను ఎర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆత్యవసర సమయంలో 100 డైల్కు ఫోన్ చేయాలని, బాలికలు, మహిళలు భయాన్ని వీడినాడాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ డ్రైవింగ్ రోడ్డు ప్రమాదాలకు కారాణం అన్నారు. మాదకద్రవ్యాలు. గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పట్టొద్దన్నారు. యువతి, యువకులు తల్లిదండ్రుల మాట వినాలని, వారిని గౌరవించాలన్నారు. యూట్యూబ్, ఇంస్ట్రాగ్రామ్, ఫేస్ బుక్, సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హత్య నేరాలు. బాల్య వివాహాలు, నేరాలపట్ల అవగహన కల్పించారు. కార్యక్రమంలో బాన్సువాడ షి టీమ్స్ సభ్యులు అనిల్, ప్రియాంక, కళాబృందం ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, శేషారావు, ప్రభాకర్, సాయిలు, పోలీస్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు రక్షితరులు పాల్గొన్నారు.

## పండుగల దృష్ట్యా పరిసరాలు శుభ్రం చేయించాలి

**సూర్య బోధన్**



బోధన్ పట్టణ మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్‌ను కలసి వినతి పత్రం సమర్పించి వారికి వర్షాల వల్ల 38వార్డులలో ఉన్న రోడ్లు డ్రైనేజీ, శానిటేషన్ విషయంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా 35 వ,వార్డు 12, వార్డులలో రోడ్లపైన గొంతులను పూడ్చాలని డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని, వర్షాల వల్ల ఇండ్ల మధ్యలో నిలిచి ఉన్న నీటిని తొలగించాలని లేని ఎడల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని విన్నవించారు. మురుగు నీరు నిలువ వల్ల దోమలు ఎక్కువ అవ్వడం దానితో ప్రజలు అనారోగ్యానికి గురై విషజ్వరాలు ప్రబలుతున్న పరిస్థితి అదేవిధంగా రాబోయే రోజుల్లో వినాయక చవితి పండగ ఉన్నం దున మండపాల ముందు అక్కడ పరిసరాలు శుభ్రం చెయ్యాలని కోరారు. ఇదే నెలలో మిలాదున్ నబి మైనార్టీల పండగ సందర్భంగా ర్యాలీ తీస్తారు. ఈ రెండు పండగల సందర్భంగా వీధి దీపాలు అవసరం ఉన్నచోట కొత్తగా బిగించాలని, వినాయక మండపాల దగ్గరలో అవసరమున్న చోట డస్ట్, మోరం వెయ్యాలని ప్రజలకు ఇబ్బందులు కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ని కలసి విన్నవించారు. అనంతరం కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్‌ని బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పెరక రామకృష్ణ, పెర్క.రామకృష్ణ, జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సభ్యులు బోధన్, బిఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షులు నాగుల రవిశంకర్ గౌడ్, శంకర్, అబ్దుల్ రహీం అత్తారి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘంలో జిల్లా సభ్యులకు నియామక పత్రాలు

**సూర్య బోధన్**




తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య గత నెలలో త్రైవార్షిక ఎన్నికలు జరిగాయి. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లా విభాగంలో ఉపాధ్యక్షులుగా, సహాయ కార్యదర్శిగా ఆర్గన్మైజర్ సెక్రెటరీగా, యువత యువజన విభాగంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన టువంటి వారిని ఎన్నిక చేయడం జరిగింది. ఎన్నికల అనంతరం మంగళ వారం వరంగల్లో ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమంలో ఎన్నిక చేయబడినటువంటి వారందరికీ కూడా నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన న్యాయవాది ప్రవీణ్ దేశ్పాం డేకి ఉపాధ్యక్షులుగా, బోధన్ పట్టణానికి చెందిన ప్రవీణ్ మహారాజ్‌కి ఆర్గన్మైజర్ సెక్రెటరీగా, జిల్లాలో ఉన్నటువంటి వారికి ప్రమాణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి రామేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వనంపల్లి జగన్మో హన్ శర్మ, ప్రధాన కార్యదర్శులు, ఇతర జిల్లాల నుంచి బ్రాహ్మణ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## గొద్మెగాంలో ఘనంగా బారడి పోచమ్మ తల్లి బోనాలు

### - ఆలరించిన శివశత్తుల ప్రదర్శన

**సూర్య పిట్లం**



మండలంలోని గొద్మెగాం గ్రామంలో బారడి పోచమ్మ తల్లి బోనాల పండుగను మంగళవారం గ్రామస్థులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామం నుండి మహిళలు సంప్రదాయ దుస్తులు దరించి బోనాలు నెత్తిన పెట్టుకొని, డీజే చప్పుళ్లు, శివసత్తుల నృత్యాల మధ్య ఊరేగింపుగా గ్రామ శివారులోని బారడి పోచమ్మ ఆలచానికి చెరుకున్నారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో శివసత్తుల ప్రదర్శన అందరిని ఆకర్షించింది. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు. గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలించిన అధికారులు

**సూర్య పిట్లం**



మండలంలోని చిన్న కొడప్గల్ గ్రామ శివారులోని ఎల్లయ్య చెరువు ఆయకట్టు ప్రాంతంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి కిషన్, ఎంఆర్ఓ రాజనరేందర్ గౌడ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో కిషన్ మాట్లాడుతూ.. పంట నష్ట వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. రైతులు అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ రేవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామస్తులకు ధైర్యన్నిచ్చిన తహసీల్దార్

**సూర్య బోధన్**



సోమవారం రాత్రి సాలురా మండల తహసీల్దార్ శశిభూషణ్ వరద ముంపు గ్రామం మంధర్నాలో రాత్రి మొత్తం మేల్కొని గ్రామస్థులతో ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని గమనిస్తూ వారితో పాటు భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామస్థులకు వరద జాగ్రత్తలు తెలియజేస్తూ ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలనైనా అందిస్తామని ధైర్యంగా ఉండమని ప్రజలకు తెలిపారు. రాత్రి వానలో కూడా తమ గ్రామానికి వచ్చి తమతో ఉండి తమకు ధైర్యాన్ని కల్పించిన తాసిల్దార్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నానో యూరియాను వాడితే రైతులకు ఖర్చు తగ్గుతుంది

**సూర్య పిట్లం**




రైతులు గురికల రూపంలో ఉన్న యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడితే రైతులకు ఖర్చు తగ్గుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.మోహన్ రెడ్డి సూచించారు. ఆయన మంగళవారం మండల కేంద్రం అయిన పిట్లంలోని పలు ప్రైవేటు ఎరువుల దుకాణాలను సందర్శించారు. యూరియా లభ్యత మరియు పంపిణీ వివరాలను తనిఖీ చేయడం జరిగి ంది. దుకాణాలలో స్టాక్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా లభ్యతలో ఎలాంటి కొరత లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారులు సురేష్, వీణ తదితరులు పాల్గొన్నారు.

## గాయపరిచిన వారిపై కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ గ్రామానికి చెందిన ఎల్లోల్ల నారాయణ రెడ్డి గాయ పరచిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. నారాయణ రెడ్డి భూమిలో ఇంటి నిర్మాణం చేపడుతున్న బుచ్చన్నను ఈ నెల 8న నారాయణ అడ్డగించారు. ఆ సమయంలో బుచ్చన్నతో పాటు భార్య గౌరవ్వ, కొడుకు మధు, అల్లుడు ప్రసాద్ లు దాడి చేసి గాయపరిచారు. బాధితుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో పేర్కన్నారు.

## సిర్పూర్ పాఠశాలకు బహుమతులు

**సూర్య మోపాల్**

ఖమ్మం లోని ఉరిమల్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెలలో జాతీయ స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన కథా,రచన,కవితల పోటీల్లో మోపాల్ మండలంలోని, సిర్పూర్ పాఠశాలకు నాలుగు బహుమతులు వచ్చాయని ప్రధనోపాధ్యాయుడు సత్యనారాయణ తెలిపారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులు రచన (రెండు పురస్కారాలు)మాధురి, మేఘనలను అభినందించారు. ఈ నెల 24న ఖమ్మం లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వీరిని సత్కరించునున్నారని చెప్పారు. తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్ రావు ను అభినందించారు. ఉపాధ్యాయులు శ్యామల, మోహన్ గాయత్రి, అక్బర్ భాషా, వందన, శ్రీనివాస్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూరు, మహారాష్ట్ర రహదారి మూసివేత

**సూర్య.బీర్కూర్.**



బీర్కూరు మండలం నుండి మహారాష్ట్ర వెళ్లే రహదారిని అధికారులు మూసివేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గైపీర్ల వాగు గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిపివేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ముందస్తు చర్యలో భాగంగా వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గం ద్వారా వెళ్లాలని ఆయన సూచించారు. ఆయన వెంట స్థానిక నాయకులు, అధికారులు ఉన్నారు.

# నిబంధనలు తప్పనిసరి

**-ఏసిపి రాజా వెంకట్ రెడ్డి**

సూర్య- నవీపేట్

గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరి నియమ నిబంధనలు పాటించాలని ఏసిపి రాజా వెంకట్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గల ఎస్ఆర్ గార్డెన్ లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరి నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. డీజే లేకుండా కేవలం పూజా కార్యక్రమాలతో నిమజ్జనం నిర్వహించే మండపాల నిర్వాహకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గణేష్ ఉత్సవ



కమిటీ సభ్యులు మండపాల నిర్వాకులు తెలంగాణ పోలీస్ శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in/ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని, ఈ సమాచారం తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాలు మరియు శోభయాత్ర సమయంలో డీజే లు ఏర్పాటు చేయరాదని, విద్యుత్ సరఫరా కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతులు తప్పనిసరి తీసుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని సూచిం చారు. భక్తిశ్రద్ధలతో మండపాలను నిర్వహిం చాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, తహసిల్దార్ వెంకటరమణ, ఎస్సై తిరుపతి, ఎంపీడీవో నాగనాథ్, విద్యుత్ ఏఈ లు ఆనంద్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వినాయక విగ్రహానికి. కరెంట్ షాక్ తగిలి యువకుని మృతి

**- పాల్వంచ మండలం ఆరేపల్లి శివారు లో విషాదం - కామారెడ్డి నుండి సిరిసిల్ల కు వినాయక విగ్రహం తరలిస్తుండగా దుర్ఘటన**

సూర్య కామారెడ్డి : జిల్లా ప్రతినిధి

కామారెడ్డి జిల్లాలో పాల్వంచ మండలంలో వినాయక విగ్రహం తరలిస్తుండగా కరెంట్ షాక్ తగిలి 19 ఏళ్ళ యువకుడు మృతి చెందిన విషాద ఘటన మంగళవారం జరిగింది. ఆర్మూర్ నుండి సిరిసిల్ల కు వినాయక విగ్రహం తీసుకెళ్తుండగా విషాదం చోటు చేసుకుంది. 20 ఫీట్లు ఎత్తుఉన్న విగ్రహానికి కరెంట్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన కామారెడ్డి బి సిరిసిల్ల రహదారి లోని పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. వినాయక చవితి ఉత్సవాలకు యువత, గణేష్ మండపాల సంఘాలు సిద్ధం



అవుతున్నారు. 27 రోజున వినాయక పండుగ ఉండటంతో విగ్రహాలను ఖరీదు చేసి చవితి మండప సంఘా లు, యువకులు తీసుకెళున్నారు. మండపాలను సిద్ధం చేసి ప్రతిమలను కూర్చోబెట్టడానికి ఏర్పా ట్లు చేస్తున్నారు. భారీ వినాయక విగ్రహాలను తీసుకెళ్తున్న క్రమంలో పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. మంగళవారం ఆరేపల్లి శివారు ప్రాంతంలో ఒకరు చనిపోయారు. సిరిసిల్లకు చెందిన 15 మంది యువకులు ఆర్మూర్ పట్టణ పరిధిలోని పెర్కిట్ లో వినాయక విగ్రహాన్ని కొనుగోలు చేశారు. అక్కడి నుంచి కామారెడ్డి మీదుగా ట్రాక్టర్ లో తీసుకెళ్తుండగా జిల్లాలోని పాల్వంచ మండలం ఆరేపల్లి శివారు లో గల కస్తూర్బా పాఠశాల సమీపంలో ట్రాక్టర్ లో ఉన్న ఇద్దరికి 11 కెవి విద్యుత్ వైర్లు తగిలి కింద పడిపోయారు. వెంటనే వారిని కామారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలిం చగా సిరిసిల్ల పట్టణం లోని గోపాల్ నగర్ కు చెందిన లక్ష్మీనారాయణ (19) మృతి చెందాడు. సుభాష్ నగర్ కు చెందిన సాయికి గాయాల య్యాయి. మాచారెడ్డి పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రహదారి ఇలా.. ప్రయాణం సాగించేది ఎలా..

సూర్య- నవీపేట్



మండలంలో గల యంచ నందిగాం గ్రామాల మధ్య రహదారి గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారి పై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అధ్వానంగా మారింది. మట్టి రోడ్డును తలపిస్తూ గుంతలలో నీరు నిలిచి పోవడంతో రాకపోకలు సాగించే వాహనదారులు గుంతలు కనిపించక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలు సందర్భాలలో ద్విచక్ర వాహనదారులు పడి గాయపడిన సంఘటనలు ఉన్నాయి. వేగంగా వచ్చే వాహనదారులు గుంతలను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో నందిగాం గ్రామస్తులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయలేక అల్జాపూర్ గ్రామం మీదుగా యంచ కు ప్రయాణం సాగించాల్సి వస్తుందని వాపోతున్నారు. రోడ్డు భవనాల శాఖ అధికారులు వెంటనే స్పందించి రహదారిని బాగు చేసి వాహనదారులను ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## మరొక అద్భుతమైన విజయం సాధించిన కామారెడ్డి SPR School విద్యార్థులు

సూర్య కామారెడ్డి టౌన్



హైదరాబాద్ T Hub లో జరిగిన “”ఇండియన్ స్పేస్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ -2025 ””అనే పోటీలో 100 పైగా పాఠశాలలు పాల్గొన్నాయి .దీనిలో కేవలం నాలుగు పాఠశాలలు మాత్రమే ఎంపికైనాయి.. Erudite అనే విభాగంలోప్రతిష్టాత్మక సంస్థ ప్రతినిధి సత్య వర్ధన్ రెడ్డి పర్యవేక్షణలో( రాకెట్ లాంచింగ్ వెహికల్స్) అనే విభాగంలో కామారెడ్డి జిల్లాకు చెందిన v SPR పాఠశాల విద్యార్థులు తృతీయ బహుమతి గెలుచుకున్నారు.

## మా వార్డులో తాగునీటి సమస్య తీర్చండి

**- మా వార్డుకు ప్రత్యేక అధికారి జాడా లేదు**

**- కనీసం బోరు మోటర్ ను రిపేరు చేయించడం లేదు**

**-11వ వార్డు ప్రజల ఆవేదన**

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మున్సిపల్ లోని 11 వార్డుకు ప్రత్యేక అధికారి రాక పోవడం తో నీటి సమస్య తలెత్తినట్లు వార్డ్ ప్రజలు తెలిపారు తాగునీటి సమస్య గత మూడు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు గాని వార్డులో ఉన్న బోరు మోటర్ గాని పనిచేయక తీవ్ర అవస్థలు పడుతున్నామని అ వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని 11వ వార్డు లింగరెడ్డి పేట మహిళలు గత మూడు రోజుల నుండి మిషన్ భగీరథ నీరు బోరు మోటర్ నుండి త్రాగునీరు రాక అవస్థలు పడుతున్నామని వార్డులో మహిళలు ప్రజలు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘంలో పలుమార్లు అధికారులకు విన్నవించిన శూన్యమేనని కనీసం ప్రత్యేక అధికారులు మా వార్డ్ పై శ్రద్ధ వహించి మాకు త్రాగునీటి సమస్య తీర్చాలని మహిళలు తమ గోడును విన్నవిస్తున్నారు.

## కోట దుర్గమాత ఆలయంలో అన్నదానం

సూర్య బాన్సువాడ రూరల్

పట్టణంలోని కోటగల్లిలో కోట దుర్గామాత ఆలయంలో మంగళవా రం కాలనీ వాసులు ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు కురుపటి మమత యోగే శ్వర్ అన్నదాన కార్యక్రమం ఏర్పా టు చేశారు. అమ్మవారికి నలభై మూడు తులాల వెండి చెమ్మయి లను దాత బలరామన్ కేస్కర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దాతకు సన్మానించారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ టార్నిలో TSWRIS సుద్ధపల్లి క్రీడాకారినిలకు గోల్డ్ మెడల్

సూర్య ఇందూర్



డిచ్పల్లి మండలం సుద్దపల్లి TSWRIS బాలికల జూనియర్ కళాశాల కీ చెందిన బేస్ బాల్ క్రీడాకారులు 16 నుండి 18 వరకు అదిలాబాద్ జిలాలో ఐ పి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి బేస్ బాల్ టోర్నమెం ట్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు విజయం పదంలో నడిపించి నటువంటి క్రీడాకారులను అభినందించిన స్కూల్ ప్రిన్సిపల్ నలిని సుద్ధ పల్లి స్కూల్ క్రీడాకారుని లికిత రాష్ట్రస్థాయి బెస్ట్ క్యాచర్ అవార్డు అందు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ సప్న మరియు జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత స్కూల్ పి ఈ టి లు జోష్న, నర్మద అకాడమీ కోచ్ మౌనిక క్రీడాకారినీలను మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పెద్దమల్లారెడ్డిలో డ్రైడే కార్యక్రమం

సూర్య- బిక్కనూర్



మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఇటీవల డెంగ్యూ వ్యాధి కేసు నమోదు కావడంతో మండల వైద్యాధికారి హేమీమా ఆదేశాల మేరకు ఆరోగ్య ఉప కేంద్ర ఏఎన్ఎం హేమలత ఆధ్వర్యంలో డెంగ్యూ బాధితుడి ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు ఇండ్ల ఎదుట ఉన్న నీటి నిల్వలను తొలగించారు. అనంతరం ఏఎన్ఎం హేమలత మాట్లాడుతూ డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని, ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బంది సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి,ఆరోగ్య సిబ్బంది యశోద, ఆశా కార్యకర్తలు ఉన్నారు

## భారీ వినాయక విగ్రహాలు తరలించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

**- ఏడి మల్లేశం**

సూర్య,లింగంపేట్



భారీ వినాయక విగ్రహాలు తరలించేటప్పుడు విద్యుత్ వైర్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని ఏడి చీకోటి మల్లేశం లింగంపేట్,శెట్పల్లి సంగారెడ్డి, గాంధారి,సర్వపూర్ వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు.ఆయన మంగళవారం లింగంపేట్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.వినాయక చవితి పండుగ పురస్కరించుకొని మండపాల నిర్వాహకులు భారీ వినాయక విగ్రహాలు కొనుగోలు చేసి హైదరాబాద్, సిరిసిల్ల,నిజాంబాద్,నగరాల నుండి సొంత గ్రామాలకు రవాణా చేస్తున్న సమయంలో నిర్వాహకులు స్వతగా చేతులు కర్రలతో విద్యుత్ వైర్లను తాకరాదని అన్నారు.మా సిబ్బందికి సమాచారం ఇస్తే ఎలాంటి ప్రమాదాలు జరగకుండా దగ్గరుండి భారీ విగ్రహాలను విద్యుత్ వైర్లు జరిపి మీ మండపాల దగ్గరకు వినాయక విగ్రహాలను చేరవేస్తారని తెలిపారు.ఏడి 8712482308,ఏఈ లింగంపేట్ 8712482292,ఏఈ శెట్పల్లి సంగారెడ్డి 8712482306,ఏఈ సర్వాపూర్ 8712482298, ఏఈ గాంధారి 8712482282 సమాచారం ఇచ్చి సహకరించాలని పేర్కొన్నారు.

## కామారెడ్డి విద్యార్థికి ఆల్ ఇండియా ర్యాంక్

**-నీట్ పీజీలో 511 ర్యాంక్**

సూర్య కామారెడ్డి



కామారెడ్డి కి చెందిన జమాల్పూర్ రామ్ తేజ్ నీట్ పీజీ-2025లో 511 ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ ప్రదర్శించారు. ఈ సందర్భంగా రామ్ తేజ్ ను అధ్యాపకులు, విద్యార్థులు, స్నేహితులు, బంధు మిత్రు లు అభినందిం చారు. కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన రామ్ తేజ్ తల్లిదండ్రులు జస్వంత్ రావు, సుజాత లు స్కూల్ అసిస్టెంట్ లు గా పనిచే స్తున్నారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు ఉపాధ్యాయ బృందాలు ఇరుగు పొరుగువారు తండ్రి జశ్వంత్ రావు తల్లి సుజాత కు అభినందనలు తెలియజేశారు.

# ఆర్ట్స్ కళాశాలలో సోషల్ వర్క్ వారోత్సవాల్లో మానవహారం

సూర్య కామారెడ్డి టౌన్

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కామారెడ్డిలో జాతీయ సామాజిక పని వారోత్సవాల్లో భాగంగా పీజీ సోషల్ వర్క్ విద్యార్థులు మంగళవారం మానవహారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు మార్కుల సాధనే జీవిత లక్ష్యం కాదని సామాజిక స్పృహ కూడా విద్యలో భాగమని సామాజిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని, ప్రజాస్వామ్య విలువలు కాపాడటం,విపత్కర పరిస్థితిల్లో తక్షణ స్పందించటం, దేశచరిత్ర, సాంస్కృతిక వారసత్వ సంపదలను



కాపాడుతూ,నేటి యువత సవ్వాళ్లను ఎదుర్కోవటానికి మరియు మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్యార్థులు శక్తివంతంగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోషల్ వర్క్ విభాగం అధిపతి డాక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం 'శాశ్వత శ్రేయస్సు కోసం తరతరాలుగా సంఘీభావాన్ని బలోపేతం చేయటం' అను ఇతివృత్తాంతానికి అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు సమాజం ఎదుర్కొంటున్న ప్రధానమైన మానసిక, ఆరోగ్య, చిన్నపిల్లల,అనాధ బాలబాలికల, కౌమారవైస్కుల, వృద్ధులు,తదితర సమస్యలకు సామాజిక కార్యకర్తల ద్వారా వాటికి పరిష్కార మార్గాలు చూపువచ్చని ప్రతి ఒక్కరూ సామాజిక సమస్యల పట్ల అవగాహన కల్పించుకొని స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ పిబి సత్యం, డాక్టర్ రమేష్ విద్యార్థులు రత్నాకర్, నగ్మా, మౌనిక,శ్రీకాంత్ నవీన్, పవన్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపై కత్తితో దాడి చేసిన తమ్ముడికి 2 ఏళ్ళ జైలు శిక్ష, 2వేల రూపాయల జరిమాన విధింపు

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



అన్నపై కత్తితో దాడి చేసిన తమ్ముడికి 2000 శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించిన జిల్లా కోర్టు వివరాలు ఇలా ఉన్నాయి కుంటి రాములు, తండ్రి భూమబాయి గుండె నెమిలి గ్రామం. ఫిర్యాది తండ్రి చిన్నతనంలోనే మరణిం చడంతో కుటుంబ బాధ్యతలు తీసుకున్నారు. ఇద్దరు చెల్లెళ్ళ వివాహాలు జరిపించగా అప్పు వచ్చింది. ఆ విషయంలో తమ్ముళ్లు గుల్ల కంటి పాపబోయి మరియు గంగారాం లను అడగగా, పెద్ద తమ్ముడు గులా పాపబోయితో మనస్పర్థలు రావడంతో వేరుగా ఉంటున్నాడు. ఫిర్యాది 13-03-2015 సాయంత్రం 8:00 గంటలకు ఆటో నడుపుకొని ఇంటికి వస్తుండగా తమ్ముడు గుల్ల కంటి పాప బోయి ఇట్టి కక్ష్యలు మనస్సులో పెట్టుకొని గొడవపడి కమ్మ కత్తితో రెండు చేతులు, ఎడమ కాలికి, తలకు గాయాలు చేశాడని ఫిర్యాది రాములు ఇట్టి విషయం లో బిచ్కుంద పి.ఎస్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా పిర్యాది ఇంటివారిని చుట్టుపక్కల వారిని విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడు అయిన గుల్ల కంటి పాప బోయి తండ్రి భూమబాయి ని అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ (బిచ్కుంద) J. వినీల్ కుమార్ గారు నిందితునికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ బి.రాజేష్ గౌడ్ , ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన బిచ్కుంద యస్ఐ A. మోహన్ రెడ్డి, CDO యన్. పవన్ కానిస్టేబుల్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## ఆభరణాల కోసం వృద్ధురాలి హత్య

**- నిందితునికి జీవిత ఖైదు 4వేలరూపాయల జరిమాన విధింపు**

**- నేరానికి శిక్ష తప్పదు - జైలు జీవితమే**

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



తేదీ 29.9.2024 నాడు గోనే బాబయ్య తండ్రి సాయిలు బిచ్కుంద గ్రామానికి చెందిన వ్యక్తి అతను మరుయు అతని బార్య రోజువారీ పనులకు వెళ్ళగా తన తల్లి అయిన గోనేకాశవ్వ వయస్సు 58 సంవత్సరాలు ఇంట్లో ఒక్కతే ఉండేది అని అయితే రోజు మాదిరిగానే తేదీ 29.9.2024 నాడు ఇంట్లో తన తల్లి ఒక్కతే ఉండగా గుడి లింగం పండరి తండ్రి సాయిలు అనే బిచ్కుంద గ్రామానికి చెందిన వ్యక్తి రోకలి కర్ర పట్టుకొని వారి ఇంటి వద్ద నుండి వేగంగా పరుగెత్తడాన్ని గమనించిన ఇంటి చుట్టుపక్కవారు వెళ్లి చూడగా ఫిర్యాదు తల్లి గోనే కాశవ్వ రక్తపు మడుగులో పడి చనిపోయి ఉన్నది అని తెలిపారు. వెంటనే ఫిర్యాది ఇంటికి వచ్చి చూసి నిర్ధారించుకొని తన తల్లిని హత్య చేసి ఆమె మెడలో మరియు చెవికి గల బంగారు ఆభరణాలు దొంగిలించినాడని ఫిర్యాదు చేయగా ఆభరణాల కొరకు హత్య కేసు గా నమోదు చేసి విచారణ ప్రారంభించడం జరిగింది.పరిశోధనలో భాగంగా పిర్యాది ఇంటివారిని చుట్టుపక్కల వారిని విచారించి, సరియగు సాక్షాలను సేకరించి నేరస్తుడు అయిన గుడి లింగం పండరి తండ్రి సాయిలు అనే బిచ్కుంద గ్రామస్తుడిని అరెస్టు చేయడం తదుపరి కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని సెకండ్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ (ఎస్సీ, ఎస్టీ కోర్టు- నిజామాబాద్) న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితునికి జీవిత ఖైదు మరియు నాలుగు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ బి. వసంత్ , ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి బాన్స్ వాడ డిఎస్పి సత్యనారాయణ, బిచ్కుంద యస్ఐ A. మోహన్ రెడ్డి, ప్రస్తుత బాన్స్ వాడ డిఎస్పి విట్టల్ రెడ్డి , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై డి. రాజేశ్వర్ , కె. శ్రీనివాస్ కానిస్టేబుల్. CDO విక్రంరెడ్డిలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు.

# లో లెవెల్ కాజ్వేలు బ్రిడ్జిల వద్ద గట్టినిఘా ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

లో లెవెల్ కాజ్వేలు బ్రిడ్జిల వద్ద నిగా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అశిశ్ సంఘ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నిజాంసాగర్ మండల కేంద్రం నుండి అచ్చంపేటకు వెళ్లే దారిలో గల లో లెవెల్ కాజ్





వే ను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. వర్షం నీరు బ్రిడ్జిపై నుండి ప్రమాదకరంగా ప్రవహిస్తుండడంతో స్థానిక అధికారులు ఏర్పాటు చేసిన భారీకేర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారుల ఆదేశించారు. ప్రజల రాకపోకలను ఆపివేసి ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులను అభినందించి మాట్లాడుతూ వర్షాలు తగ్గి వరదలు ఉధృతి తగ్గేవరకు ఇదేవిధంగా పటిష్టంగా ఉండి 24 గంటలు నిఘా ఉంచి ఎట్టి పరిస్థితుల్లో ఎవరిని బ్రిడ్జి దాటనివ్వరాదని సూచించారు. మండలంలో ఎక్కడైనా ఇలా బ్రిడ్జిపై నుంచి వాటర్ వెళితే వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్మయితోపాటు తాసిల్దార్ బిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, మండల ప్రత్యేక అధికారి ప్రమీల, ఎస్ఐ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద డిజె సౌండ్ నిషేధం

సూర్య బాల్కొండ/ముప్కాల్



వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల వద్ద డిజె సౌండ్ లను నిషేధించినట్లు ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ముప్కాల్ మండలం,వివిధ గ్రామాల గ్రామ పెద్దలు గణేష్ యువజన సంఘాలు సభ్యులతో ముప్కాల్ జీఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో ముప్కాల్ మండలం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్మాణ మరియు గణేష్ నిమర్జనం లో తీసుకోవలసిన జాగ్రత్త గురించి వివరించారు. సిఐ శ్రీధర్ రెడ్డి,ఎస్సై రజినీకాంత్ మాట్లాడుతూ గణేష్ యువజన యూత్ సంఘాలు ఆన్లైన్లో గణేష్ మండపాల నిర్మాణం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గణేష్ మండపాలు రోడ్లమీద పెట్టకుండా, భక్తుల సౌకర్యంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని గణేష్ మండపాలకు విద్యుత్ కరెంట్ కేబుల్ వైర్లతో అప్రమత్తంగా ఉండాలని సౌండ్ డీజే బాక్సులు పెట్టడం నిషేధమని గణేష్ మండపాల వద్ద గణేష్ విగ్రహం నిర్మాణం రోజు నుండి గణేష్ నిమజ్జనం రోజు వరకు గణేష్ మండపం వద్ద రోజుకు ఒక సభ్యులు గణేష్ మండపం వద్ద ధూప దీప నైవేద్యాలు పూజలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తగా రోజుకు ఒకరు చొప్పున మండలంలో ఉన్న ప్రతి గణేష్ మండపాల వద్ద రాత్రి సమయంలో ఉండాలని గణేష్ నిమజ్జనం రోజున సీరియల్ నంబర్ ప్రకారం గొడవలు లేకుండా ఐక్యమత్యంతో గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తి భావంతో నిర్వహించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముంతాజుద్దీన్ ఎంపీడీవో గంగాధర్ విడిసి అధ్యక్షులు సిద్ధ రమేష్ విద్యుత్ శాఖ అధికారులు యువజన సంఘాల నాయకులు, మైనార్టీ సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

### 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ప్రత్యేక మహిళా సంఘాల ఏర్పాటు ఆహ్వానం

**-వేల్పూర్ లో మొదటి సంతోషిమాత వృద్ధుల సంఘం ఏర్పాటు**

సూర్య వేల్పూర్



మహిళ సంఘాలను బలోపేతం చేయడం కోసం ఐకేపీ ఆధ్వర్యంలో వినూత్న ప్రచారం చేస్తున్నారు. గ్రామలలో ఇప్పటి వరకు సంఘాల్లో లేని వారిని గుర్తించి కోత్త సంఘాల ఏర్పాటు కోసం వేల్పూర్ మండలంలోని వేల్పూర్ గ్రామంలో బొట్టు పెట్టి సంఘాల్లోకి అహ్వానించడం జరుగుతుందని ఐకేపీ సిసి ఏడేల్లి రవి అన్నారు గ్రామ సంఘాల ప్రతినిధులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సంఘంలో లేని సభ్యులకు బొట్టు పెట్టి సంఘాల్లోకి అహ్వానించడం మరియు 60 ఏళ్లు దాటిన వృద్ధులకు ప్రత్యేక సంఘాల ఏర్పాటు చేస్తున్నా మని వీరికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పించాబోతు ఒదాని అన్నారు. వికలాంగులు సైతం తప్పనిసరిగా సంఘాల్లో చేరలని 15 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల లోపు కిషోర బాలికలకు కుడా ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందుకు ఈ సర్వే దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ విఓఏలు అన్నపూర్ణ, మాధురి, లావణ్య , కావ్య, మానస గ్రామసంఘల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అప్రోచ్ ఛానల్ ను పరిశీలించిన ఏసిపి..

సూర్య- నవీపేట్



బినోల శివారులో గల ప్రాణహిత చేవెళ్ల అప్రోచ్ ఛానల్ ను ఏసిపి రాజా వెంకట్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. బినోల శివారులో రైస్ మిల్ నిర్మాణ పనులలో భాగంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రాణహిత చేవెళ్ల అప్రోచ్ ఛానల్ నుండి సుమారు వెయ్యి ట్రిప్పుల మొరాన్ని తరలించారు. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు అక్రమ మొరం తరలింపును అడ్డుకున్నారు. దీంతో కొంత మంది బినోల గ్రామస్తులు నీటిపారుదల శాఖ అధికారులను నిలదీయడంతో వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా గ్రామానికి చెందిన మహేందర్ అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అనుమతులు లేకుండా మొరం తరలింపు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ విచారణ జరపాలని అధికారులకు ఆదేశించారు. కేసు విచారణలో భాగంగా భాగంగానే ఏసీపి ప్రాణహిత చేవెళ్ల అప్రోచ్ ఛానల్ తో పాటు మొరం తరలించిన రైస్ మిల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అంతకుముందు యంచ వద్ద గల గోదావరి నదిని పరిశీలించారు. ఆయనతోపాటు సిఐ శ్రీనివాస్ ఎస్ఐ తిరుపతి ఏఎస్ఐ మోహన్ రెడ్డి ఉన్నారు.